www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily



పాఠకులకు, ప్రకటన కర్తలకు, పత్రికా సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు.. దీపావళి పర్వదినం సందర్భంగా నేడు మన పత్రికకు సెలవు.

భద్రాద్రిన్యూస్ ఎడిటర్

హైదరాబాద్ సంపుటి: 05 సంచిక: 280 ఆదివారం 08-11-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు: 05 వెల : 5

సన్నబియ్యంపై వ్యాపారుల సిండికేట్!

- మార్కెట్లో కనిపించని సోనా మసూరి, హెచ్ఎంటీ రకాలు
- ప్రభుత్వం నిర్ణయించిన ధరలు బేఖాతరు
- .79 బియ్యం.. మార్కెట్లో రూ.95కు విక్రయం
- సిండికేట్గా మారిన వ్యాపారులు
- గోడౌన్లలో నిల్వలు.. బయట 'నో స్టాక్' బోర్డులు
- బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మకాలు
- పట్టించుకోని పౌరసరఫరాల శాఖ అధికారులు
- సామాన్యుల జేబులకు చిల్లు.. కుటుంబ బడ్జెట్పై భారం
- అక్రమ నిల్వలపై తనిఖీలు చేపట్టాలని ప్రజల డిమాండ్

భద్రాద్రిబ్యూరో భద్రాద్రిన్యూస్

మార్కెట్లో సన్నబియ్యం కని పించకుండా పోయింది. సోనా మసూరి, హెచ్ఎంటీ లాంటి ఫైన్ రైస్ రకాలు దుకాణాల్లో అడిగితే లేవని చెబుతున్నారు. ప్రభుత్వం రేట్లు ఫిక్స్ చేసినా క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. పైగా వ్యాపారులు సిండికేట్గా మారి కృత్రిమ కొరత సృష్టిస్తూ, ఉన్న సరుకును గోడౌన్లలో దాచి పెట్టి సామాన్యులను దోచుకుంటు న్నారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర

మిగతా 6లో..





ఇందిరమ్మ ఇళ్లకు ఒక్క రూపాయి ఇవ్వొద్దు

డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదు: మంత్రి సీతక్క

- ఇళ్ల మంజూరు, బిల్లుల చెల్లింపులకు లంచాలు అవసరం లేదు
- ఒక్క సిమెంట్ బస్తా రూ.230కే అందించేలా ప్రణాళిక
- రాష్ట్రంలో ఇప్పటికే 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు
- 150 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు
- కొత్తగూడలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు
- బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి
- అడవుల నరికివేత, అక్రమ పోడు సాగును సహించం

కొత్తగూడ,నవంబర్ 7 (భద్రాద్రిన్యూస్):-

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో లబ్ధిదారుల నుంచి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించా రు. ఇళ్ల మంజూరు, నిర్మాణం, బిల్లుల చెల్లింపు విషయంలో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. మరోవైపు సిమెంట్ కంపెనీలతో చర్చించి ఒక్కో సిమెంట్ బస్తాను రూ.230కే అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని వె ల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని,

మిగతా 6లో..

నైపుణ్యాభివృద్ధితో యువతకు ఉద్యోగ అవకాశాలు

- టాస్క్ ఉచిత శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి
- ములుగు టాస్క్ కేంద్రం ద్వారా 220 మందికి శిక్షణ.. దాదాపు 100 మందికి ఉద్యోగాలు
- ఉద్యోగాలు పొందిన వారికి సగటున నెలకు రూ.25 వేల వరకు వేతనం
- బీఎఫ్ఎస్ఐ అనుసంధానంతో కొనసాగనున్న ఉచిత శిక్షణ
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

3

ముసాయిదా ఓటరు జాబితాలో పేరు చేరని అర్హులకు మరో అవకాశం.

- నిర్దేశిత ప్రకటనతో ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలి.
- ఇప్పటికే ఫారం–6 సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు.
- నవంబర్ 21 నాటికి ప్రక్రియ పూర్తి చేయాలి.
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



3

గిరిజనుల ఉపాధే ధ్యేయంగా ఎకో టూరిజం అభివృద్ధి



- పర్యాటక రంగంతో ఆదివాసీలకు స్థిరమైన ఆదాయం..
- స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు.
- ప్రకృతి వనరులను కాపాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి.
- గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

భద్రాద్రి న్యూస్ ములుగు

ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ ఆదివాసీ గిరిజనులకు స్థిరమైన జీవనోపాధి, స్థానిక యువతకు ఉపాధి అపకాశాలు కల్పించేలా ములుగు జిల్లాలో ఎకో టూ రిజాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు.

అటవీ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రా ధాన్యమిస్తూ పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. శనివారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ స్టేట్ ఛాంబర్ లో అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్తో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అటవీ, పర్యావరణ పరిరక్షణ, ఎకో టూరిజం అభివృద్ధి, ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ఆదివాసీ గిరిజ నుల జీవనోపాధి తదితర అంశాలపై

మిగతా 2లో..

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు.. లబ్ధిదారుల ఆనందంలో భాగస్వామైన కలెక్టర్ అంకిత్

- **శ్రీనగర్ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించి, టపాసులు కాల్చిన జిల్లా కలెక్టర్**

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 7 (భద్రాద్రిన్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తుండగా.. ఆ ఇళ్లలో దీపావళి వేడుకలు మరింత ప్రత్యేకంగా నిలిచాయి. ఇందులో భాగంగా నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' సంబరాల్లో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొని లబ్ధిదారుల కుటుంబాల్లో పండుగ ఆనందాన్ని నింపారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీలో పర్యటించిన కలెక్టర్.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన వసంత, ఉపేంద్ర, లీలావతి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం వారితో కలిసి దీపాలు వెలిగించి, టపాసులు కాల్చి దీపావళి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. లబ్ధిదారుల సంతోషంలో భాగస్వాములై పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరడం సంతోషకరమన్నారు. సొంతింటిలో కుటుంబ సభ్యులతో కలిసి పండుగలు జరుపుకోవడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. టపాసులు కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన భద్రతా జాగ్రత్తలు పాటించి సురక్షితంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సవేరాం, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచడమే లక్ష్యం.

- **ముదిగొండలో ఎలక్టోరల్ క్లబ్ పోటీల నిర్వహణ.**

ముదిగొండ, నవంబర్ 7(భద్రాద్రిన్యూస్):-

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు శనివారం ముదిగొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎలక్టోరల్ క్లబ్ పోటీలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి డి. రమణయ్య ఉపాధ్యాయులు వై దేవయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని మొత్తం 13 పాఠశాలల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు. ఎన్నికల ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగం, ప్రజాస్వామ్యంలో పౌరుల బాధ్యతలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీపీఓలు డి. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర్లు, తెలుగు సహాయక ఉపాధ్యాయుడు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు. విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.





ఐ ఎల్ పి ఎ 6వ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- **ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిల్ల రాజేంద్ర ప్రసాద్**

వరంగల్, నవంబరు 7(భద్రాద్రిన్యూస్):-



హనుమకొండ జిల్లా కేంద్రం 'డి' కన్వెన్షన్ లో ఈ నెల నవంబర్ 14 న జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ 6వ రాష్ట్ర సదస్సుకు రాష్ట్రంలోని న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, మహబూబాబాద్ వరంగల్ జిల్లా నర్సంపేట కోర్టులలో న్యాయవాదులు, బార్ అసోసియేషన్ నాయకులు, ఐ ఎల్ పి ఎ నాయకులతో కలిసి గోడ పత్రికలను, కర పత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అంబేద్కర్ పిలుపునిచ్చిన 'పే బ్యాక్ టు సొసైటీ' లక్ష్యంగా నల్ల కోట్లతో నీలి విప్లవం నినాదంతో ఐ ఎల్ పి ఎ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో నిరంతరం బహుజన అణగారిన పేద న్యాయవాదుల వృత్తి నైపుణ్యం కోసం కృషి చేస్తూనే బహుజన సమాజ చైతన్యం కోసం పని చేస్తున్నామని అన్నారు. సాంస్కృతిక విప్లవం విజయవంతం కాకుండా బహుజన సమాజ విముక్తి జరగదని, భారత రాజ్యాంగం న్యాయవాదులకు ఉపయోగపడే గ్రంథమే కాదని బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చే స్ఫూర్తిదాయక వాహనమని అలాంటి రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామగ్రామానికి తీసుకెళ్లడమే ఐ ఎల్ పి ఎ లక్ష్యమని ఆయన అన్నారు.

బి.సి మోర్చా జాతీయ అధ్యక్షులు చౌదరి వికాస్ పటేల్ అధ్యక్షతన జరుగు సదస్సుకు ముఖ్య అతిథిగా విశ్రాంత హై కోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కమీషన్ కమీషనర్ జస్టిస్ ఈద తిరుమలదేవి హాజరవుతున్నారని, గౌరవ అతిథులుగా వరంగల్, హనుమకొండ జిల్లా జడ్జిలు వి.బి. నిర్మలా గీతాంబ, ఎం.ఆర్. సునీత లు, పంచాయతీ రాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హాజరవుతున్నారని తెలిపారు.

79 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మహిళా స్వేచ్ఛ అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుధారాణి, ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్ల తొలగింపు అనే అంశంపై ప్రొఫెసర్ గుగులోతు వీరన్న నాయక్, సామాజిక న్యాయం బహుజనుల ఐక్యత అనే అంశంపై తెలుగు అకాడమీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రజాస్వామ్యంలో జడ్జీల నియామకం లోపాలు అనే అంశంపై ఐ ఎల్ పి ఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్ ఉపన్యాసాలు ఇస్తారని తెలిపారు. వీరితో పాటు ఐ ఎల్ పి ఎ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్ జె శాంసన్, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి. రామచంద్రం, మెటుపల్లి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ రాజారాం, బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాసురాం నాయక్, రాష్ట్రీయ ముక్తి మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమ్మద్ ఫహీమొద్దీన్, ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రమేష్, ప్రొఫెసర్ వెంకయ్య, ప్రొఫెసర్ ఈసం నారాయణ, ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్, ఆదర్శ విద్యా సంస్థ చైర్మన్ బూర విద్యాసాగర్, బ్యాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి నరేందర్, బ్యాంసెఫ్ నాయకులు ఎ సంతోష్ కుమార్, ఐ ఎల్ పి ఎ నాయకులు తిప్పన డాంగే, తీగల జీవన్ గౌడ్, వి.ఎం. కృష్ణారెడ్డి, గజ్జల వెంకట్ రెడ్డి, అనంత ఆంజనేయులు, భానుప్రియ, చిల్ల రమేష్, టి. దేవిడ్, మహమ్మద్ ముధసిర్ అహ్మద్, వెంకటయ్య ముదిరాజ్ తదితర మేధావులు హాజరవుతారని తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర కమిటి సభ్యులు ఎగ్గడి సుందర్ రామ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు విలాసాగరం సురేందర్ గౌడ్, తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. వెంకటరత్నం, ఉపాధ్యక్షులు నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి టి. సైదులు, మహబూబాబాద్ బార్ అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జంగం సిద్ధార్థ, ఐ ఎల్ పి ఎ తొర్రూరు బార్ అధ్యక్షులు వలపు మధుసూదన్, కలవకొలను ప్రవీణ్ రాజు, తొర్రూరు న్యాయవాదులు పల్లవి, నాగరాజు, చంద్రయ్య, మహేష్, ఐలోని, శ్రీధర్, యాకేందర్, రమేష్, మహబూబాబాద్ న్యాయవాదులు ఆరేళ్లి శ్రీనివాస్, దర్శనం రామకృష్ణ, బాలాజి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, వాసం ఆనంద్, రాజమణి, మందుల శ్రీనివాస్, హరిబాబు, నర్సంపేట న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, షేక్ రహీమోద్దీన్, దొంతి సాంబయ్య, మోటూరి రవి, రోజ, పండగ శ్రీనివాస్, శివ తదితరులు హాజరయ్యారు.

గిరిజనుల ఉపాధే ధ్యేయంగా ఎకో టూరిజం అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

విస్తృతంగా చర్చించారు. అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన జయేష్ రంజన్‌కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లాలోని దట్టమైన అడవులు, కొండలు, వాగులు, జలపాతాలు, సహజసిద్ధమైన ప్రకృతి ప్రాంతాలు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉన్నాయని అన్నారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, ప్రకృతి వనరుల ప్రత్యేకతలకు అనుగుణంగా ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.

పర్యాటక అభివృద్ధిలో స్థానిక ప్రజలను, ముఖ్యంగా ఆదివాసీ గిరిజనులను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ కళలు, ఆహార ఉత్పత్తులను పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పించవచ్చని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

అటవీ, పర్యావరణ పరిరక్షణ నిబంధనలను పాటిస్తూనే ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు తదితర అత్యవసర సదుపాయాల కోసం చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల్లో అనవసర జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అటవీ, పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని జయేష్ రంజన్‌ను మంత్రి కోరారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు.



జిల్లా ప్రకృతి సంపదను భవిష్యత్ తరాలకు కాపాడుతూ, స్థానిక ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ దిశగా అటవీ, పర్యావరణ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీపబ్లిక్ స్కూల్, ఖమ్మంలో ఘనంగా దీపావళి వేడుకలు

ఖమ్మం ప్రతినిధి, నవంబరు 7(భద్రాద్రిన్యూస్):-

ఖమ్మంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నవంబర్ 6, 2026న దీపావళి పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, దీపాలు మరియు అందమైన అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు.

దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని టపాసులకు దూరంగా ఉంటూ, కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ కె. రవీందర్ రెడ్డి గారు, డైరెక్టర్ శ్రీమతి పి. వినీతా రెడ్డి గారు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులను, విద్యార్థులను యాజమాన్యం అభినందించింది.



ముసాయిదా ఓటరు జాబితాలో పేరు చేరని అర్హులకు మరో అవకాశం.

- **నిర్దేశిత ప్రకటనతో ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలి.**
- **ఇప్పటికే ఫారం–6 సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు.**
- **నవంబర్ 21 నాటికి ప్రక్రియ పూర్తి చేయాలి.**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

భద్రాద్రి న్యూస్ ములుగు







తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు చేరని అర్హులైన ఓటర్లకు తమ పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.

శనివారం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో SIR 2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో SIR2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 109-ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో మొత్తం 27,842 మంది ఓటర్లను ఏఎస్డీడీ కేటగిరీ కింద గుర్తించినట్లు తెలిపారు. వీరిలో మరణించిన వారిగా 8,354 మంది, శాశ్వతంగా నివాసం మారిన వారిగా 14,207 మంది, డూప్లికేట్‌గా 4,015 మంది, ఆచూకీ లభించని వారిగా 1,219 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్యుమరేషన్ ఫారాలు జారీ అయినప్పటికీ, అవి తిరిగి అందక గైర్హాజరు, నివాసం మార్పు, మరణం, డూప్లికేట్ (ఏఎస్డీడీ)గా గుర్తించడం వల్ల ముసాయిదా జాబితాలో పేర్లు చేరని అర్హులైన ఓటర్లకు ఈ అవకాశం వర్తిస్తుందని తెలిపారు. సంబంధిత ఓటర్లు తమ ప్రస్తుత సాధారణ నివాస ప్రాంతానికి చెందిన ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), సహాయ ఎన్నికల నమోదు అధికారి (ఏఈఆర్వో) లను సంప్రదించాలని సూచించారు. నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉంటున్న సంబంధిత ఓటర్లు పూర్తిచేసిన ఎన్యుమరేషన్ ఫారంతో పాటు, గతంలో ఫారం సమర్పించలేకపోవడానికి గల కారణాలను అనుబంధం-బీలో పేర్కొని సమర్పించాలని తెలిపారు. ఈ పత్రాలను సంబంధిత ఈఆర్వో, ఏఈఆర్వో లేదా బీఎల్వోకు స్వయంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా అందించవచ్చని పేర్కొన్నారు. ఈసీఐనెట్ ద్వారా ఈ-సంతకంతో ఆన్‌లైన్‌లో సమర్పించే సదుపాయాన్ని కూడా కల్పించనున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారి, ఈ ప్రత్యేక అవకాశం పరిధిలోకి వచ్చే ఓటర్లు ఫారం-8 సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎన్యుమరేషన్ ఫారంతో పాటు అనుబంధం-సీలో పాత, కొత్త చిరునామాలు, కొత్త నియోజకవర్గ వివరాలను నమోదు చేసి, నివాస ధృవీకరణ పత్రంతో ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి సంబంధించిన ఈఆర్వో లేదా ఏఈఆర్వోకు సమర్పించాలని సూచించారు. అవసరమైన సహాయం కోసం కొత్త నివాస ప్రాంతంలోని బీఎల్వోను సంప్రదించవచ్చని తెలిపారు. చిరునామా ధృవీకరణ పత్రాలు లేని నిరాశ్రయులకు బీఎల్వో క్షేత్రస్థాయి పరిశీలన నివేదికను నివాస రుజువుగా పరిగణిస్తారని పేర్కొన్నారు. సంబంధిత ఓటర్లు తమ పాత ఓటరు గుర్తింపు కార్డు సంఖ్యను ఉపయోగించి భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాన్ని పొందవచ్చని తెలిపారు. ఇప్పటికే ఎస్ఐఆర్ ప్రక్రియలో కొత్త ఓటరు నమోదుకు ఫారం-6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం, అనుబంధ ప్రకటన సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సంబంధిత ఓటర్ల జాబితాలను పేరు చేరకపోవడానికి గల కారణాలతో సహా పోలింగ్ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాలు, సంబంధిత ఇతర కార్యాలయాల్లో మళ్లీ ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. ఈ జాబితాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లు తెలిపారు. బీఎల్వోలు రాజకీయ పార్టీల బూత్‌స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటికీ వెళ్లి సంబంధిత ఓటర్లను సంప్రదించి, ఫారాలు అందజేయడంతో పాటు వాటిని సమర్పించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. అందుబాటులో ఉన్న సంప్రదింపు వివరాల ఆధారంగా వాట్సాప్, ఈమెయిల్, ఎస్ఎంఎస్ తదితర మార్గాల ద్వారా కూడా ఫారాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అందిన దరఖాస్తులపై అర్హత, సాధారణ నివాసం తదితర వివరాలను నిబంధనల మేరకు పరిశీలించి, ఆమోదించిన పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఆమోదం పొందిన ఓటర్లకు గతంలో కేటాయించిన ఓటరు గుర్తింపు కార్డు సంఖ్యనే తిరిగి కేటాయిస్తారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను నవంబర్ 21 నాటికి అన్ని విధాలా పూర్తి చేసి, వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుకునేందుకు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆలోచనకు జిల్లా స్థాయి గుర్తింపు!

- **మురుగునీటితో పచ్చని తోట.. జిల్లా స్థాయిలో గుమ్మడిదొడ్డి విద్యార్థుల సత్తా!**
- **'గ్రే వాటర్ టు గ్రీన్ గార్డెన్' ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి.. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు..**
- **ఉపాధ్యాయుల హర్షం**

వాజేడు, నవంబర్ 7 (భద్రాద్రి న్యూస్):



చిన్న వయసులోనే వినూత్న ఆలోచనలతో పెద్ద సమస్యలకు పరిష్కారాలు చూపిస్తూ గుమ్మడిదొడ్డి చల్మా పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ (NCSC-2026) జిల్లా స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకోవడంతో పాటు, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై అందరి ప్రశంసలు అందుకున్నారు.

ములుగు జిల్లా, వాజేడు మండలం గుమ్మడిదొడ్డి చల్మా గ్రామంలోని MPUPS పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎం. హర్షవర్ధన్, ఎం. జీవన్ తేజ రూపొందించిన 'గ్రే వాటర్ టు గ్రీన్ గార్డెన్' (మురుగునీటితో పచ్చని తోట) అనే వినూత్న సైన్స్ ప్రాజెక్టు జిల్లా స్థాయి పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఇళ్లలో రోజువారీ అవసరాలకు వినియోగించిన నీటిని వృథాగా పారబోయకుండా, తగిన విధంగా శుద్ధి చేసి మొక్కల పెంపకానికి తిరిగి ఉపయోగించుకునే సరికొత్త విధానాన్ని విద్యార్థులు తమ ప్రాజెక్టు ద్వారా వివరించారు. నీటి కొరతను అధిగమించడం, నీటి వృథాను అరికట్టడం, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలకు ఈ ప్రాజెక్టు చక్కని పరిష్కారాన్ని చూపించింది.

కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆలోచనలను ఆచరణలో చూపించిన విద్యార్థుల ప్రతిభ న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది. జవహర్‌నగర్‌లోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో గైడ్ టీచర్ డి. నాగార్జున మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ విజయాన్ని సాధించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఎం. హర్షవర్ధన్, ఎం. జీవన్ తేజతో పాటు గైడ్ టీచర్ డి. నాగార్జునను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరిప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనూ అపారమైన ప్రతిభ దాగి ఉందని ఈ విజయం మరోసారి నిరూపించిందని ప్రశంసించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయం సాధించి పాఠశాలకు, మండలానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

- **వి బి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్**

భద్రాద్రి న్యూస్ వెంకటాపురం

బీసీ సంఘాల ఆత్మగౌరవ భవనాలకు. 88. 50కోట్ల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని తెలియజేసిన వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆత్మ గౌరవ భవనాలతో పాటు బీసీలకు విద్య ఉద్యోగ అవకాశాలు మరియు రాజకీయ రంగంలో బీసీలకు అవకాశాలు కల్పిస్తూ బీసీలను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు బీసీ కార్పొరేషన్ ద్వారా 90% సబ్సిడీ రుణాలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్రంలో వెనకబడి ఉన్నటువంటి బీసీ కులాలను అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నందున బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు .



ప్రజా సమస్యలు పరిష్కరించాలని. డిసెంబర్ 29న చలో హైదరాబాద్

- **కార్యక్రమ కరపత్రం భద్రాచలంలో ఆవిష్కరణ. కార్యక్రమాన్ని జయప్రదం చేయండి పిలుపు.**
- **CPIML మాస్ లైన్ పార్టీ భద్రాచలం**

భద్రాద్రి న్యూస్ భద్రాచలం

నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం నిరంకుశ, ఫాసిస్టు విధానాలు వేడనాడాలని సర్ పేరుతో ప్రతిపక్షాల ఓట్లను రద్దు చేయటాన్ని ఆపాలని, రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని ,రైతు పంటలకు కనీస మద్దతు ధరలు ఖర్చుల మీద 50 శాతం అదనంగా కలిపి నిర్ణయించాలని, ప్రభుత్వ సంస్థల ద్వారానే కొనుగోలు చేయాలని,అలాగే రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 420 వాగ్దానాలు చేసిందని వాటిని అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం జరిగిందని ఇప్పటికైనా ఈ నిర్లక్ష్యం విడనాడి వాటి అమలకు చర్యలు చేపట్టాలని ముఖ్యంగా కరువు నివారణ చర్యలు చేపట్టాలని పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్లు వివిధ రకాల పెన్షన్లు ఇవ్వాలని ఉపాధి పనికి 2 వందల రోజులు పని దినాలు ఇచ్చి రోజుకూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని, కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని ,విద్యారంగ సమస్యల పరిష్కరించాలని నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లతో డిసెంబర్ 29న వేలాది మందితో హైదరాబాదులో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ర్యాలీ బహిరంగ సభ జరప తలపెట్టామని సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చేల రంగారెడ్డి ,జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం ఈరోజు భద్రాచలంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో కరిపత్రాన్ని ఆవిష్కరించి ప్రకటించారు. ఈ సభకు ర్యాలీకి జిల్లా నుండి పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అన్ని వర్గాల ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కెచ్చేల కల్పన డివిజన్ నాయకులు దాసరి సాయన్న PDSU భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్,pow డివిజన్ అధ్యక్షులు మునిగేలా మహేశ్వరి, శాంతక్క, పిరిదోజ్, రమాదేవి, భాస్కర్, ప్రణయ్, ప్రసాద్, బ్లెస్సి, హోజర్ తదితరులు పాల్గొన్నారు.



స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో "దీపావళి వేడుకలు"

ఖమ్మం ప్రతినిధి ,నవంబరు 7(భద్రాద్రిన్యూస్):-

స్థానిక శ్రీనగర్‌కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో దీపావళి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రకరకాల ఆకారాలలో దీపాలను వెలిగించి కండ్లు మిరుమిట్లు గొలిపే విధంగా రంగు రంగుల కాంతివంతమైన కాకరవత్తులను వెలిగించి ఒక రోజు ముందుగానే దీపావళికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ దీపావళి పండుగను కాలుష్యరహితంగా, పర్యావరణ హితంగా జరుపుకోవాలని తారాజువ్వలాగా ఆకాశమే హద్దుగా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటూ మీ భవిష్యత్తు అంతా దీపావళి వెలుగుల మాదిరి □పకాశవంతం కావడానికి స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ ప్రణాళిక బద్దంగా పనిచేస్తుందని □పత్యేకంగా తెలియచేసారు. దీపావళి ప్రత్యేకతను తెలియచేస్తూ చెడుపై మంచి విజయానికి చిహ్నంగా దీపావళిని జరుపుకుంటారని అందరి జీవితాలలో అంధకారం తొలిగి వెలుగులు నిండాలని సుఖసంతోషాలతో ఉండాలని విద్యార్థులను ఆశీర్వదించి అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని పర్యావరణ హితమైన దీపాల వెలుగులతో దీపావళి జరుపుకోవాలని విద్యార్థులు టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కె .సురేష్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు మరియు తల్లిదం□డులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

- **దీపావళి ప్రతి ఇంటా సరికొత్త వెలుగులు నింపాలి – మాజీ ఎంపీ నామ**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 7(భద్రాద్రి న్యూస్):-

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దీపావళి పండుగ చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం, చెడుపై మంచి సాధించిన విజయాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. దీపాల కాంతులతో ప్రతి ఇల్లు ప్రకాశించే ఈ పండుగ ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి నూతనోత్సాహాన్ని, మంచి భవిష్యత్తును అందించాలని, రైతులు, కార్మికులు, వ్యాపారులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో అభివృద్ధి, ప్రగతి వెల్లివిరియాలని అభిలషించారు. పండుగను కుటుంబ సభ్యులు, ఆత్మీయులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కాలుష్యాన్ని తగ్గించే పర్యావరణహిత టపాసులనే వినియోగించాలని, చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు పర్యవేక్షిస్తూ తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీపావళి పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సరికొత్త వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు



నైపుణ్యాభివృద్ధితో యువతకు ఉద్యోగ అవకాశాలు

- **టాస్క్ ఉచిత శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**
- **ములుగు టాస్క్ కేంద్రం ద్వారా 220 మందికి శిక్షణ.. దాదాపు 100 మందికి ఉద్యోగాలు**
- **ఉద్యోగాలు పొందిన వారికి సగటున నెలకు రూ.25 వేల వరకు వేతనం**
- **బీఎఫ్ఎస్ఐ అనుసంధానంతో కొనసాగనున్న ఉచిత శిక్షణ**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**

భద్రాద్రి న్యూస్ ములుగు



నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ములుగు జిల్లాలోని టాస్క్ కేంద్రం ద్వారా అందిస్తున్న ఉచిత శిక్షణను యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. శనివారం ములుగులోని తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించే బీఎఫ్ఎస్ఐ ప్లేస్‌మెంట్ లింక్డ్ ట్రైనింగ్, 'మేక్ ఇండియా కేపబుల్' ఉచిత ఉద్యోగ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయడంతో పాటు, ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగాలు సాధించేలా టాస్క్ కేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందిస్తోందని వివరించారు.
ములుగు జిల్లాలోని టాస్క్ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 220 మందికి ఉచిత శిక్షణ అందించినట్లు మంత్రి తెలిపారు. ప్రతి బ్యాచ్‌లో 50 నుంచి 60 మంది శిక్షణ పొందుతున్నారని, శిక్షణ పొందిన వారిలో దాదాపు 100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన వారికి సగటున నెలకు రూ.25 వేల వరకు వేతనం లభిస్తోందని తెలిపారు. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాలకు సంబంధించిన బీఎఫ్ఎస్ఐ అనుసంధానంతో ఉచిత శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు మంత్రి వివరించారు. బీఎఫ్ఎస్ఐ ప్లేస్‌మెంట్ లింక్డ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, 'మేక్ ఇండియా కేపబుల్' కార్యక్రమాల ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.నిరుద్యోగ యువత తమకు అవసరమైన ఐటీ, ఇతర ఉద్యోగ నైపుణ్య శిక్షణను టాస్క్ కేంద్రంలో పొందాలని మంత్రి సూచించారు. శిక్షణతో పాటు ప్లేస్‌మెంట్ అవకాశాలు కూడా అందుబాటులో ఉన్నందున యువత ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. నైపుణ్యాలను పెంపొందించుకొని, ఆత్మవిశ్వాసంతో ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ వైర్మన్ బానోతు రవిచందర్, టాస్క్ సెంటర్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గ్రీన్ దీపావళి వేడుకలు

- **పర్యావరణ సహిత దీపావళి కోసం స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల ప్రయత్నం**

-ఖమ్మం ప్రతినిధి నవంబర్ 7: భద్రాద్రిన్యూస్



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం కాలుష్య రహితంగా, పర్యావరణహితంగా గ్రీన్ దీపావళి వేడుకలను సంబరంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల ముగ్గులతో, పూల ముగ్గులతో తీర్చిదిద్దారు.
అనంతరం లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నూనె ప్రమిదలను వెలిగించి దీపావళి వేడుకలను విద్యార్థులు ఉత్సాహంగా జరిపారు. గ్రీన్ దీపావళి సందేశాన్ని చెబుతూ స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు నిర్వహించిన దీపావళి సంబరాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ దీపావళి వేడుకలను పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. చెడుపై మంచి విజయం సాధించిన ప్రతీకగా పురాణాల కాలం నుంచి దీపావళి సంబరాలు జరుపుకుంటున్నామన్నారు. దీపావళి వెలుగుల ప్రస్థానాన్ని భవిష్యత్తులోనూ కొనసాగించాలని తెలిపారు. కాలుష్యాన్ని కలగజేయకుండా, పర్యావరణాన్ని రక్షించుకునే విధంగా దీపావళి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



వి.డి.వోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్లో దీపావళి వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ,నవంబరు 7(భద్రాద్రిన్యూస్):-





స్థానిక వి.డి.వోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలోని విద్యార్థులు దీపావళి పండుగకు ఒకరోజు ముందే దీపావళిని ఉత్సాహంగా నిర్వహించారు. పిల్లలు రంగు, రంగుల దుస్తులతో వివిధ రకాల దీపాలను వెలిగించి దీపావళిని దీపాల పండుగగా జరిపారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ దీపావళి అని చిన్నారులకు దీపావళి పండుగ ప్రాముఖ్యతను, మన ఆచార వ్యవహారాల పట్ల, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల మరియు మన పండుగల యొక్క గొప్పతనాన్ని అంతేకాక ధనలక్ష్మి పూజ ఈ రోజు చేస్తే ధనధాన్యాలు, అష్టశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. దీపావళి పండుగలో బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలు కాటన్ దుస్తులను మాత్రమే ధరించి టపాసులను జాగ్రత్తగా కాల్చాలని, ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను పిల్లలకు తెలియజేశారు. ఈ దీపావళి పండుగలాగే ప్రతి ఒక్కరి జీవితం నూతన కాంతులతో వెలుగొందాలని కోరారు.

ప్రీ ప్రైమరీ చిన్నారులు ఈ ఉత్సవాలలో సరదాగా పాల్గొని ఎంతగానో ఆనందించారు. డైరెక్టర్స్ నీలిమ ఆర్.వి. నాగేంద్రకుమార్, శ్రీ శ్రీధర్‌రావు, చిన్నారులకు దీపావళి శుభాకాంక్షలను అందించారు.

ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ పాఠశాల డైరెక్టర్స్ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

రఘునందన్ యాదవ్ ను అభినందించిన మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్

ఖమ్మం ప్రతినిధి ,నవంబరు 7(భద్రాద్రిన్యూస్):-



తెలంగాణ రాష్ట్ర యాదవ ఫెడరేషన్ చైర్మన్ రఘునందన్ యాదవ్ ను హైదరాబాదులోని వారి స్వగృహంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ సభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు తెలంగాణ రాష్ట్రయాదవ్ ఫెడరేషన్ చైర్మన్ గా నియమితులైన రఘునందన్ యాదవ్ ను అభినందించి, పుష్పగుచ్ఛ మందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు గౌరవంగా కులవృత్తి పరంగా గతంలో ఎన్నడూ లేని విధంగా యాదవ కార్పొరేషన్ చైర్మన్ ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కిందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. యాదవుల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడు సంవత్సరములు గడిచినప్పటికీ ఎలాంటి పథకాలు ప్రకటించకపోవడం, జనాభాపరంగా చట్టసభలలో యాదవ ప్రజా ప్రతినిధులు లేకపోవడం దురదృష్టకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి యాదవులు కీలకపాత్ర వహించారని, ఎన్నికలలో చేసిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని, కోకాపేటలోని యాదవ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని, యాదవ విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం కల్పించాలని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ, జిల్లాస్థాయిలో డిసిసిబి చైర్మన్, జడ్పీ చైర్మన్ లు గా యాదవులకు అవకాశం ఇవ్వాలని మల్లి బాబు యాదవ్ కోరారు. యాదవుల కొరకు ప్రత్యేక పథకాలను చేపట్టాలని, ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగిందని, దీనిపై వారు వెంటనే స్పందించి యాదవులు మా పార్టీకి ఆయువు పట్టులాంటి వారని , కొద్దికాలంలో యాదవ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రకటించనున్నట్లుగా హామీ ఇచ్చారని రఘునందన్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ డైరెక్టర్ మల్లికార్జున్ తుప్పాతి రవి పోట్లపల్లి సాయికృష్ణ, ఉరబిండి వెంకన్న, దేగల రాజు చిలకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా 'దీపావళి' వేడుకలు

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 7 (భద్రాద్రిన్యూస్):



సర్వజ్ఞ పాఠశాలలో 'దీపావళి' పండుగ వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఘనంగా జరుపుకున్నారు. వర్ణరంజితమైన ముగ్గులు, సాంప్రదాయ వస్త్రధారణలు, తీపి మిఠాయిల పంపిణీతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ శ్రీ R.V. నాగేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ - "దీపావళి అంటే కేవలం వెలుగుల పండుగ మాత్రమే కాదు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. విద్యార్థులు తమ జీవితంలో అజ్ఞానమనే చీకట్లను పారద్రోలి, జ్ఞానమనే వెలుగులను నింపుకోవాలి. క్రమశిక్షణ, నిరంతర శ్రమ ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని సందేశాన్నిచ్చారు.

పాఠశాల డైరెక్టర్ శ్రీమతి K. నీలిమ గారు మాట్లాడుతూ - "మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను జరుపుకోవడం ఎంతో అభినందనీయం. విద్యార్థులందరూ పర్యావరణహిత (గ్రీన్) బాణాసంచా ఉపయోగిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సురక్షితంగా దీపావళిని జరుపుకోవాలి" అని ఆకాంక్షించారు.

ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినులు వేసిన రంగవల్లే (ముగ్గులు) అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరికీ తీపి మిఠాయిలు పంపిణీ చేశారు. చివరగా విద్యార్థులందరూ సురక్షితంగా తపాకాయలు కాల్చి, దీపావళి సంతోషాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం (సిబ్బంది), విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విశేషంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

పట్టభద్రుల ఓట్ల నమోదులో దేవభక్తుని కిషోర్ బాబు ముందంజ

- **పట్టభద్రుల ఓట్ల నమోదులో దేవభక్తుని కిషోర్ బాబు ముందంజ**
- **8వ డివిజన్‌లో శభాష్ అనిపించిన నమోదు ప్రక్రియ.. ఏకంగా 403 ఓట్లు పూర్తి**
- **ఇంటింటికీ తిరిగి యువ గ్రాడ్యుయేట్లను కలిసిన కిషోర్ బాబు బృందం**
- **జిల్లా పార్టీ కార్యాలయంలో బాధ్యులకు ఫారాల అందజేత**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 7(భద్రాద్రిన్యూస్):-

రానున్న ఖమ్మంపరంగల్‌నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మార్గదర్శకంలో, ఖానాపురం హవేలీ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ సూచనలతో నగరంలోని 8వ డివిజన్‌లో చేపట్టిన ఓట్ల నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. స్థానిక బీఆర్ఎస్ ముఖ్య నేత, ఎమ్మెల్సీ ఓట్ల నమోదు 8వ డివిజన్ ఇన్చార్జి దేవభక్తుని కిషోర్ బాబు పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతూ, డివిజన్ పరిధిలో ఇప్పటివరకు ఏకంగా 403 గ్రాడ్యుయేట్ ఓట్లను నమోదు చేయించి పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.

యువ గ్రాడ్యుయేట్లను చేర్పించడంలో ప్రత్యేక చొరవ..

డివిజన్‌లోని ప్రతి వీధిని జల్లెడ పడుతూ అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించడంలో కిషోర్ బాబు విశేష కృషి చేశారు. గోపాలపురం, ఎల్బీ నగర్ ప్రాంతాల్లో వాంకుడోత్ సురేష్ నేతృత్వంలో, వైఎస్సార్ కాలనీలో కందాల వీరేందర్ గౌడ్, బాలపేటలో మందనపు నరేష్ సారథ్యంలో టీమ్‌లను ఏర్పాటు చేసుకుని విస్తృతంగా తిరిగారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొన్న పాత ఓటర్లను నేరుగా కలవడమే కాకుండా, 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న నూతన గ్రాడ్యుయేట్లను గుర్తించి వారిని ఓటరు జాబితాలో చేర్పించడంలో కిషోర్ బాబు కీలక పాత్ర పోషించారు. చదువుకున్న యువతకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ స్వయంగా దరఖాస్తులు పూర్తి చేయించారు.

పార్టీ కార్యాలయంలో ఫారాల అందజేత..

డివిజన్ వ్యాప్తంగా సేకరించిన 403 ఎన్‌రోల్‌మెంట్ ఫారాలను జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్‌కు, అలాగే ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి తరపున ఖానాపురం హవేలీ కోఆర్డినేటర్ బొల్లికొండ కార్తీక్‌కు దేవభక్తుని కిషోర్ బాబు బృందం లాంఛనంగా అందజేశారు. ఇంత పెద్ద ఎత్తున స్వల్ప వ్యవధిలోనే బాధ్యతాయుతంగా ఓట్లు నమోదు చేయించి ముందువరుసలో నిలిచినందుకు కిషోర్ బాబును పార్టీ ముఖ్య నేతలు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో కిషోర్ బాబుతో పాటు డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బానోత్ శివ, ఎస్‌కే రహీం, వడ్రనపు శ్రీనివాసరావు, రెంటపల్లి రమేష్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, పమ్మి రమేష్, పలిమేల ప్రవీణ్, అజ్మీరా గాంధీ, ఎస్‌కే ఈసబ్ తదితరులు పాల్గొని ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేశారు. కిషోర్ బాబు చొరవతో డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీకి పట్టభద్రుల నుంచి భారీ మద్దతు లభిస్తోంది.





త్రివేణి పాఠశాలలో ఘనంగా సర్ సి.వి. రామన్ జయంతి వేడుకలు

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 7(భద్రాద్రిన్యూస్):-

ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సర్ చంద్రశేఖర వెంకట రామన్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని త్రివేణి పాఠశాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన జీవితం, శాస్త్రరంగంలో చేసిన పరిశోధనలు, రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ గురించి విద్యార్థులకు వివరించారు.
డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. సర్ సి.వి. రామన్ సాధించిన విజయాలు ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. నిరంతర పరిశ్రమ, ఆసక్తి, పట్టుదలతోనే గొప్ప ఆవిష్కరణలు సాధ్యమవుతాయని, రామన్ జీవితం విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాలుష్యానికి దూరంగా... ఆనందాలకు చేరువగా త్రివేణిలో దీపావళి సంబరాలు

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 7 (భద్రాద్రిన్యూస్):

దీపావళి పండుగను పర్యావరణ హితంగా, కాలుష్య రహితంగా జరుపుకోవాలనే సందేశంతో ఖమ్మంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు “హ్యాపీ & సేఫ్ దీపావళి - పర్యావరణ హిత దీపావళి మనందరి బాధ్యత” అంటూ నినదిస్తూ శబ్ద రహిత బాణాసంచా కాల్చి,ఆనందించారు.
ఈ సందర్భంగా డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. దీపావళి వెలుగుల పండుగ అని, బాణాసంచా వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు సురక్షితమైన, కాలుష్య రహిత దీపావళిని జరుపుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





ట్రాఫిక్ ఆర్ఎస్ఐగా వీరభద్రం.. ఐటీ కోర్ టీమ్ బాధ్యతల్లో మౌనిక

- **పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో బాధ్యతల స్వీకరణ**

ఖమ్మం, నవంబర్ 7 (భద్రాద్రిన్యూస్):



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధుల నిర్వహణలో భాగంగా ట్రాఫిక్ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ (ఆర్ఎస్ఐ)గా బి. వీరభద్రం, ఐటీ కోర్ టీమ్ విభాగం ఆర్ఎస్ఐగా మౌనిక శనివారం బాధ్యతలు స్వీకరించారు.
పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వీరిద్దరికీ బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతనంగా నియమితులైన అధికారులు పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.
పీఆర్వో, ఖమ్మం పోలీస్ కమిషనరేట్

ఇందిరమ్మ ఇళ్ల కు ఒక్క రూపాయి ఇవ్వొద్దు

మొదటిపేజీ తరువాయి

ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు.
శనివారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. బూరుగుపులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, లబ్ధిదారుల కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేశారు. అనంతరం వారితో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.
కొత్తగూడ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 150 మంది అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. కొత్త ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. సంపూర్ణ పోషణ అభియాన్‌ను ప్రారంభించడంతో పాటు గిరిజన ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను పంపిణీ చేశారు.

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకుని అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. అడవులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, అటవీ ప్రాంతాలను నరికివేయడం, కొత్తగా పోడు సాగు కోసం అడవులను తొలగించడం సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ తెలంగాణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ రూప్ సింగ్, వజ్జ సారయ్య, చల్లా నారాయణరెడ్డి, సుంకరబోయిన మొగిలి, బిట్ల శ్రీనివాస్, ఈర్ప రాజేశ్వర్, పుల్సామ్ పుష్పలత, మల్లెల భాగ్యమ్మ, రణధీర్, ప్రశాంత్ యాదవ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీన్నబియ్యంపై వ్యాపారుల సిండికేట్!

మొదటిపేజీ తరువాయి

ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ రేటు రూ.79.. అమ్మేది రూ.95..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సన్నబియ్యం ధరలను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సోనా మసూరి బియ్యం రూ.79, హెచ్ఎంటీ బియ్యం రూ.79గా, మిగతా సన్న రకాలను రూ.66 నుంచి రూ.79 మధ్య నిర్ణయించింది. రిటైల్ వ్యాపారులు ఈ ధరలకే విక్రయించాలని స్పష్టం చేసింది. కానీ మార్కెట్లో పరిస్థితి భిన్నంగా ఉంది. ఏ దుకాణంలో చూసినా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు బియ్యం లభించడం లేదు. రూ.90 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్నారు. అంటే కిలోకు రూ.15 నుంచి రూ.20 అదనంగా వసూలు చేస్తున్నారు. 25 కిలోల బస్తా తీసుకుంటే రూ.400 వరకు అదనపు భారం పడుతోందని వినియోగదారులు వాపోతున్నారు.

నో స్టాక్ బోర్డుతో కృత్రిమ కొరత..

మార్కెట్లో ఫైన్ రైస్ బియ్యానికి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. దుకాణాల ముందు 'నో స్టాక్' బోర్డులు పెడుతూ వినియోగదారులను వెనక్కి పంపుతున్నారు. వాస్తవానికి గోడౌన్లలో భారీగా నిల్వలు ఉన్నా, బయటకు తీయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. డిమాండ్ ఎక్కువగా ఉన్న సోనా మసూరి, హెచ్ఎంటీ రకాలను దాచిపెట్టి, రేటు పెంచిన తర్వాత బయటకు తీస్తున్నారని తెలుస్తోంది.

గోడౌన్లలో దాచిపెడుతూ బ్లాక్ మార్కెట్ దందా..

పండుగ, పెళ్లిళ్ల సీజన్‌ను ఆసరాగా చేసుకుని కొందరు హోల్‌సేల్ వ్యాపారులు పెద్ద ఎత్తున బియ్యాన్ని గోడౌన్ల లో నిల్వ చేస్తున్నారు. మార్కెట్లో కొరత ఉందనే భావన కల్పించి, ఆ తర్వాత బ్లాక్‌లో అధిక ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. రైతుల దగ్గర తక్కువ ధరకు కొని, వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్ముతూ మధ్యలో భారీ లాభాలు గడిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పట్టించుకోని పౌరసరఫరాల శాఖ..

ధరలు అమాంతం పెరుగుతున్నా పౌరసరఫరాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటివరకు ఒక్క తనిఖీ కూడా చేపట్టలేదని, ఎక్కడా బిల్లులు తనిఖీ చేయలేదని తెలుస్తోంది. దీంతోనే వ్యాపారులకు అలుసుగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.

సామాన్యుల పై అదనపు భారం..

నిత్యావసర ధరలు ఇప్పటికే ఆకాశాన్నంటుతుండగా, సన్నబియ్యం ధరలు కూడా పెరగడంతో కుటుంబ బడ్జెట్ తలకిందులవుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మార్కెట్లో తనిఖీలు చేపట్టి, కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం లభించేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



గేమింగ్ కృత్యాలతో విద్యార్థుల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపొందించాలి

- **డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులు నిరంతరం అభ్యసనం చేయాలి : జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి**

ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 7 (భద్రాద్రిన్యూస్):

గేమింగ్ వంటి వినూత్న కృత్యాల ద్వారా విద్యార్థుల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి గణిత ఉపాధ్యాయులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్, ఖాన్ అకాడమీ డిజిటల్ కార్యక్రమాలపై గణిత ఉపాధ్యాయులకు స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ.. మూడు రోజుల శిక్షణతోనే సరిపెట్టుకోకుండా ఉపాధ్యాయులు నిరంతరం సాధన చేస్తూ, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసించాలని సూచించారు. గేమింగ్ కృత్యాల్లో కృత్రిమ మేధస్సు, డిజిటల్ సాంకేతికతను జోడించి వినూత్నమైన అభ్యసన కార్యక్రమాలను రూపొందించినప్పుడే విద్యార్థుల్లో డిజిటల్ విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. పాఠశాలల్లో అందుబాటులో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులు, కంప్యూటర్లను సమర్థంగా వినియోగించుకోవాలని, ఖాన్ అకాడమీలో విద్యార్థుల నమోదు, క్రియాశీలత శాతాన్ని పెంచాలని కోరారు. గతంలో ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు మాత్రమే పరిమితమైన ఖాన్ అకాడమీ డిజిటల్ విద్యా వనరులను తెలంగాణ ప్రభుత్వ చొరవతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైతం అందుబాటులోకి తీసుకురావడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు రోజుల శిక్షణలో ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్‌లోని కోడింగ్, పైథాన్, కోడ్ మిత్ర వంటి అంశాలతో పాటు స్క్రాచ్ యానిమేషన్ సాంకేతికతపై ఉపాధ్యాయులు అవగాహన పొందారని తెలిపారు. ఖాన్ అకాడమీ డిజిటల్ వేదికలో విద్యార్థులను నమోదు చేయడం, ఖాతాలను క్రియాశీలం చేయడం వంటి అంశాలను రిసోర్స్ పర్సన్లు వివరించారని జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఇన్‌ఛార్జి రమేష్, రిసోర్స్ పర్సన్లు మహేష్, కిషోర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

